# కష్టాల కాంగ్రెస్ కావాలా.. సంక్షేమ బీఆర్‌ఎస్ కావాలా..?

పెగడపల్లి : బీఆర్‌ఎస్ అభ్యర్థి మంత్రి ఈశ్వర్‌కు బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న రాములపల్లి మహిళలు



వెంగళాయిపేట ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న బీఆర్‌ఎస్ అభ్యర్థి , మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రజలు

- ఎవరు కావాలో మీరే నిర్ణయం తీసుకోండి
- కర్ణాటక ప్రజలను మోసం చేసి గెలిచిన్రు
- ఒక్క హామీ అమలు చేయక గోసపెడుతున్నరు
- ఆ పార్టీ వస్తే రాష్ట్రం 50 ఏండ్లు వెనక్కి పోతది
- ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- పెగడపల్లి మండలంలో ప్రజా ఆశీర్వాద యాత్ర

పెగడపల్లి/వెల్గటూర్, నవంబర్ 23: కాంగ్రెస్ వస్తే అన్నీ ఇబ్బందులే. ఏండ్ల కొద్ది పాలించి రాష్ట్రంలో చేసిందేమీలేదు. అన్నీ స్కాంలు తప్ప అభివృద్ధి ఉండదు. నమ్ముకున్న ప్రజలకు కష్టాలు, కన్నీళ్లు మిగిల్చే కాంగ్రెస్ కావాలా..? ప్రజా సంక్షేమానికి పాటుపడే బీఆర్‌ఎస్ కావాలా..? మీరే నిర్ణయం తీసుకోవాలి' అని ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. గురువారం రాములపల్లి, వెంగళాయిపేట, లింగాపూర్, శాలపల్లి, వెల్గటూర్ మండలం రాజారంపల్లి గ్రామంలో ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టగా, ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయాచోట్ల మంత్రి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాల్లో ముందంజలో ఉందని, పదేళ్ల సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధిని సాధించిందని వివరించారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలను అష్టకష్టాల పాలు చేస్తోందన్నారు. ఆరు నెలల కింద కర్ణాటకలో దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 50 ఏండ్ల పాలనలో నీళ్లు, విద్యుత్, విద్య, వైద్యం లేక ప్రజలు నానా కష్టాలు పడ్డారని, ఆ బాధలు ఇంకా ఎవరూ మర్చిపోలేదన్నారు. రైతులకు 3 గంటల కరంటు చాలని పార్టీ చీఫ్ రేవంత్ రెడ్డి మాట్లాడడం సరికాదని, మూడు గంటలు ఎట్లా చాలుతదో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చే బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని ప్రజలకు మంత్రి ఈశ్వర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఇక్కడ పార్టీ రాష్ట్ర నేత వోరుగంటి రమణారావు, జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్‌రావు, ఎంపీపీ గోళి శోభ-సురేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్ పర్సన్ లోక నిర్మల, సర్పంచులు తోట గంగాభవాని, చిందం సులోచన, బొడ్డు తార, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, పార్టీ మండలాధ్యక్ష, కార్యదర్శులు లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, నందగిరి, నంచర్ల విండో చైర్మన్లు కర్ర భాస్కర్ రెడ్డి, మంత్రి వేణుగోపాల్, ఆర్బీఎస్ మండలాధ్యక్షుడు ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ రాజు ఆంజనేయులు, కో-ఆప్షన్ సభ్యుడు రహీం, మండల అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడు ఇరుగురాల ఆనందం, యూత్ అధ్యక్షుడు సంతోష్, మహిళా అధ్యక్షురాలు సుంకరి మమత, పార్టీ నాయకులు తోట మోహన్‌రెడ్డి, సాగి శ్రీనివాసరావు, తోట మహేందర్, కాశెట్టి సత్తయ్య, వీరేశం, రాంమచంద్రం, నరేష్‌రావు, నారెడ్డి రాజిరెడ్డి, పుల్లూరి సత్యనారాయణ, శ్రీనివాస్, భాస్కర్‌రావు, సత్యనారాయణరావు, దేవయ్య, కరుణాకర్, విజయ్ యాదవ్, సంజీవరెడ్డి, జానీపాషా, నరేష్ ఉన్నారు. వెల్గటూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, సింహాచలం జగన్, ఎంపీటీసీ గాజుల మల్లేశం, సీనియర్ నేత ఏలేటి చంద్రారెడ్డి, సంగ రమేశ్, రెడ్ల కృష్ణ, గూడ రాంరెడ్డి, జలేంధర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, మహేందర్‌రెడ్డి, మేరుగు జానీ తదితరులున్నారు..



బీఆర్‌ఎస్ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బతుకమ్మలతో స్వాగతం పలుకుతున్న రాములపల్లి మహిళలు

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శికి బీఆర్‌ఎస్ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్‌కుమార్

- కాంగ్రెస్, బీజేపీలతో అయ్యేది లేదు పోయేది లేదు
- వారి పాలన మనకు కొత్తనా..
- నన్ను ఆశీర్వదించండి
- జగిత్యాల అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్‌కుమార్
- జిల్లా కేంద్రంలో ప్రచారం

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 23: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమమని, పనిచేసే ప్రభుత్వానికే మద్దతు పలుకాలని జగిత్యాల అభ్యర్థి డాక్టర్ ఎం సంజయ్‌కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో వార సంత జరిగే అంగడి గద్దెల ప్రచారం చేశారు. జగిత్యాల నియోజకవర్గం, పట్టణానికి చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మూడో సారి అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలతో కూడిన మేనిఫెస్టోను అందించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని చిరువ్యాపారులు, ప్రజలను కోరారు. అలాగే జగిత్యాల ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి అరుముల్ల శ్రీనివాస్ బీఆర్‌ఎస్‌లో చేరగా, కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఆటోలకు ఫిట్‌నెస్ ఫీజును మాఫీ చేస్తామని, ఆటో డ్రైవర్లకు రూ. 5లక్షల బీమా కల్పిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జుంబర్తి రాజ్‌కుమార్, ఎఫ్‌సీఎస్ డైరెక్టర్ అరుముల్ల వపన్, పార్టీ పట్టణ కార్యదర్శి ప్రశాంత్‌రావు, సీనియర్ నాయకులు నాచుపెల్లి రెడ్డి, చందా పృధ్వీధర్, నిరంజన్ పాల్గొన్నారు.



మల్లాపూర్ : ఓబులాపూర్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లకు బతుకమ్మను అందజేస్తున్న చిన్నారి

# మీ వెంటే ఉంటా.. తోడై నిలుస్తా

- ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా
- సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు
- కోరుట్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల
- తొమ్మిది గ్రామాల్లో విస్తృత ప్రచారం

మల్లాపూర్, నవంబర్ 23: 'నేను మీ బిడ్డను. మీ వెంటే ఉంటా.. తోడై నిలుస్తా. ఒకసారి ఆశీర్వదించండి.. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని' కోరుట్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పిలుపునిచ్చారు. గురువారం ఓబులాపూర్ ఎస్టీ తండా, ఓబులాపూర్, సంగెం-శ్రీరాంపూర్, కొత్తదాంరాజ్‌పల్లి, పాతదాంరాజ్‌పల్లి, వాల్గొండ, వాల్గొండ ఎస్టీ తండ, కుస్తాపూర్, రత్నాపూర్, సిరిపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలు నిర్వహించారు. ఆయా చోట్ల మాట్లాడారు. తెలంగాణ రాక ముందు గ్రామాలు ఎలా ఉండేవో.. ప్రస్తుతం ఎలా ఉన్నాయో..? ఆలోచించాలని సూచించారు. గ్రామాల్లో పుట్టి పెరిగిన సీఎం కేసీఆర్‌కు ప్రజల కష్టాసుఖాలన్నీ స్పష్టంగా తెలుసునని, అందుకే గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులను కేటాయించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, గ్రామాల్లోని కార్యకర్తలు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలపై చర్చ పెట్టాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ప్రజలు ఓట్లు వేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని పేర్కొన్నారు. అనంతరం పలు గ్రామాల్లో బీజేపీ, కాంగ్రెస్ నుంచి సుమారు 50 మంది కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కాటిపల్లి సరోజన, జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి దేవర సురేష్‌రావు, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మైదాస్ శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు ఏనుగు రాంరెడ్డి, ఆర్బీఎస్ జిల్లా డైరెక్టర్ దేవ మల్లయ్య, సర్పంచులు భుక్య రజిత, అలిశెట్టి రవి, పాలెపు దిలీప్, బద్దం సరిత, దరంసోత్ కళావతి, దండిక గంగు, సరికెల లక్ష్మీ, భూక్య గోవింద్‌నాయక్, ఎంపీటీసీలు క్యాతం సుజాత, దేవ ముత్తమ్మ, మాజీ ఎంపీపీలు బద్దం నర్సారెడ్డి, నల్ల రాజన్న పాల్గొన్నారు.

# కోరుట్లలో బీజేపీకి బిగ్ షాక్

- పార్టీకి ఇద్దరు కౌన్సిలర్ల రాజీనామా
- అర్వింద్ వైఖరి నచ్చక గుడ్‌బై చెబుతున్నట్లు వెల్లడి
- మర్యాద లేనిచోట ఉండలేమంటూ ఆవేదన



దాసరి సునీత, 11వ వార్డు కౌన్సిలర్, కోరుట్ల



మొలుమూరి అలేఖ్య, 12వ వార్డు కౌన్సిలర్, కోరుట్ల

కోరుట్ల, నవంబర్ 23: కోరుట్లలో బీజేపీకి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు సిట్టింగ్ కౌన్సిలర్లు గురువారం రాజీనామా చేసి సంచలనం సృష్టించారు. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని 11వ వార్డుకు చెందిన బీజేపీ సిట్టింగ్ కౌన్సిలర్ దాసరి సునీత, 12వ వార్డు బీజేపీ సిట్టింగ్ కౌన్సిలర్ ములుమూరి అలేఖ్య పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు వేర్వేరుగా లేఖను విడుదల చేశారు. దాసరి సునీత, ములుమూరి అలేఖ్య అను తాము గత మున్సిపల్ ఎన్నికల్లో 11, 12వ వార్డుల నుంచి బీజేపీ అభ్యర్థులుగా గెలిచామని, తర్వాత పార్టీ, వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలూ కష్టపడినట్లు చెప్పారు. ఇన్నాళ్లూ అధికార పార్టీని ప్రశ్నిస్తూ పార్టీలో కొనసాగామని, కానీ ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అర్వింద్ కనీసం తమను ప్రజా ప్రతినిధులుగా చూడకుండా చాలా చులకన చేసి ప్రవరిస్తున్నారన్నారు. వార్డుల్లో పర్యటన సమయంలో తమ పేర్లు ఉచ్చరించడానికి కూడా ఇష్టపడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలూ పని చేస్తున్న కార్యకర్తలకు కనీస మర్యాద ఇవ్వడం లేదని వాపోయారు. మర్యాద లేని చోట ఉండడం ఇష్టం లేక పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. ఇన్ని రోజులు తమకు సహకరించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, తమ భవిష్యత్ కార్యాచరణను త్వరలో వెల్లడిస్తామని లేఖల్లో ప్రకటించారు.